# మళయాళ సినిమా

రామాటాకీసులో మంచి మలయాళం సినిమా వచ్చిందని తెలిసిన దగ్గరనుంచి సుబ్బారావు తెగ ఉబలాటపడిపోతున్నాడు ఆ సినిమా చూడాలని. కాని, అతడిప్పుడు అలాంటి సినిమాలు చూడక పోవడంతో కొద్దిగా సిగ్గు, ఎవరన్నా చూస్తారేమో నన్న భయం. కాని, చూడాలి. మొత్తం మీద ఒక రోజు బయలుదేరాడా సినిమాకి.

జనాలు చాలామంది వున్నారు. టిక్కెట్టు దొరికేదెలా? అటూ, ఇటూ తిరుగుతుంటే అతడి పాతకాలపు స్నేహితుడొకడు 'అలో, సుబ్బారావ్!' అని పలకరించాడు.

దొరికిపోయిన దొంగలాగా వెకిలిగా నవ్వి, ఖాళీ చేతులు చూపించాడు టిక్కెట్టు లేదని. అతగాడి ఫ్రెండు నే ప్రయత్నిస్తానని క్షణంలో టిక్కెట్టు సంపాదించాడు. సుబ్బారావు చాలా ఆశ్చర్యపోయి ఎలా దొరికాయి టిక్కెట్లు అనడిగాడు. లైన్లో ఒక కుర్రాడుంటె బ్రతిమాలి తీయించాను. అన్నాడా ఫ్రెండు.

'మంచి కుర్రాడే, అడగ్గానే తీసిచ్చాడు. కుర్రాళ్ళంటే అలా వుండాలయ్యా. మా ఇంట్లో మా కుర్రా డున్నాడు, ఎందుకు? సినిమాకి రారా అంటే 'సినిమాలు నాకు చూడ్డం ఇష్టం వుండదని డబ్బులు తీసుకుని డిబ్బిలో దాచుకుంటాడు. ఆ కుర్రాడ్ని ఇంటర్వెల్‌కు కలవమను. మనతోటి టీ కొట్టిద్దాం అన్నాడు సుబ్బారావు.

అలాగేలే అన్నాడు అతడి ఫ్రెండు.

అందరూ లోపలికి వెడుతుంటే సుబ్బారావు తన స్నేహితునితో సహా పోయి తన సీట్లో కూర్చు న్నాడు. సుబ్బారావు ప్రక్క సీట్లో వున్న కుర్రాడ్ని చూపెడుతూ ఆ అబ్బాయే మనకు టిక్కెట్లు తీసిచ్చింది అనన్నాడు అతడి ఫ్రెండు.

తన ఫ్రెండు చూపించిన కుర్రాడివంక చూసి సుబ్బారావు ఒక్కసారిగా నిశ్చేష్టుడైపోయాడు. ఆ కుర్రాడెవ్వడో కాదు, సుబ్బారావు పన్నెండేళ్ళ కొడుకు. అంతమందిలో తన కొడుకుని దండించా లనుకున్నాడు. కాని, ఇందాకే కదా ఆ కుర్రాడికి 'గుడ్ బాయ్' అని సర్టిఫికెట్ ఇచ్చింది. అది జ్ఞాపకం వచ్చి దిక్కుచచ్చిపోయి సిగ్గుపడుతూ, కుర్చీలో కూలబడ్డాడు. ఆ కుర్రాడు మట్టుకు రెప్పవాల్చకుండా, కళ్ళు తిప్పకుండా తెరవంకే చూస్తున్నాడు.

—కృష్ణదాసరి

# తొలి అనుభవం



కె.బి.కృష్ణ

అది శోభనం గది.

గదిలోని మల్లెపూల అలంకరణ, సుగంధాల పరిమళాలు, మిఠాయిల సువాసనలు వీటన్నింటినీ మించి ఆ గదిలో నూతన దంపతులు అతీతమైన రుచిలో వున్నారు. వాళ్ళకు వాస్తవ ప్రపంచంతో సంబంధం లేనట్టుగా వుంది.

శరీరంలో అధికమైన వేడి వున్నప్పుడు పిచ్చెక్కి నట్టుంది. ఆ వేడి నార్మల్‌కి చేరేక ఎంతో హాయిగా వుంటుంది. అలాంటి స్థితికి ఆ నూతన దంపతులు వచ్చారులాగుంది. అతను లేచి సిగరెట్ ముట్టించి దాదాపు సగం సిగరెట్ అయ్యేవరకూ ఒకే ఒక దమ్ము లాగేడు. ఆనందాతిరేకంతో వుండాల్సిన అతని ముఖం చాలా చికాకుగా వుంది.

"ఏయ్ ఇది నీకు మొదటి అనుభవమేనా?"

"———" అప్పటివరకూ అతని చేష్టలకు బలి అయిపోయిన ఆ అమ్మాయి నూరు పల్క లేదు.

"మాట్లాడవేం? ఇది నీకు మొదటి అనుభవ మేనా?"

"అవును."

"అబద్ధం చెప్పద్దు. నాకు ఎంతో మంది స్నేహితులు చెప్పారు, నేను ఎన్నో పుస్తకాలు చది వాను మొదటి అనుభవంలో వున్న మజా. కాని, నువ్వు సెకండ్ హేండ్‌లా కనిపిస్తున్నావ్ నాకు. ఛీ, వెధవ సంత. మా అమ్మ వినలేదు 'బాగా చదువు కున్న పిల్ల' అని మోజుపడింది. ఆ అమ్మాయి అన్నింటికి మౌనంగా వుంది. "ఈ మొదటి అను భవం సంగతేమిటి?" ఆమెకు అర్థం కావడం లేదు. తన మనస్సులో అప్పటివరకూ వున్న మధురమైన ఊహలు సుడిగుండాలై ఆమె కళ్ళల్లోంచి పొంగి వస్తున్నాయి బయటికి. ఏడ్పు సాగింది.

"ఆడ ... లకు ఈ ఏడుపు ఒకటి. నీకు, నాకు రాస్. రాస్. నేను మా ఇంటికి వెళ్ళిపోతున్నాను. పన్నెండు గంటలకు బస్ వుంది. నీ దారి, నా దారి వేరు. నేను మళ్ళీ పెళ్ళి చేసుకుంటాను. మీవాళ్ళు నన్ను మోసం చేశారు."

ఆ అమ్మాయిలో కదలిక వచ్చింది. అతని కాళ్ళు పట్టుకుంది.

"ఏమండీ, నేను మగాడిని ఇంతవరకూ ఎరగను. ఇప్పుడే వెళ్ళిపోకండి అందరూ ఏమైనా అను కుంటారు. మీరు అన్నట్టుగానే ఉదయం వెళ్ళి పోదురుగాని."

ఏమనుకున్నాడో ఏమో. మంచం మీద పడు

## గడ్డం కింద బెల్లమ్ముక్క

లక్ష్మీపతి సోఫాలో అనీజీగా వాలిపోయి ఆలోచిస్తు న్నాడు. అతని మనసు చాలా విచారంగా వుంది. ఆర్థికపరమైన ఇబ్బందుల్ని తను తెలివితేటలతో దాటుకుని, ఒక అంతస్తుకి చేరుకున్నాడు జీవి తంలో. పెద్ద ఇంజనీర్ ఇప్పుడు. సంపాదనకి లోటు లేదు. మేడా, కారూ, టి.వి. వగైరా అన్ని దాబులూ అమిరాయి. భార్య శాలినీ, ఇద్దరు పిల్లలు, తనూ నలుగురే ఇంత మేడలో. ఇంకేం కావాలి? అనడిగింది మనసు.

'కావాలి, కావాలి' అన్నాడు లక్ష్మీపతి ఆరా టంతో.

"ఏమిటో నేనెంత చెప్పినా మీ వర్రీ మీరు మానుకోరు" అంది శాలిని భర్తని చూస్తూ.

"ఎంత ప్రాప్తం వుంటే అంతే దక్కుతుంది" అంది మళ్ళీ తనే.

లక్ష్మీపతి కారులో ఆఫీసుకి బైల్దేరుతూ దోవలో తన డ్రయివరు రాజు నడిగాడు. "రాజా ఈ మధ్య మీకు మళ్ళా అబ్బాయి కలిగేడని చెప్పావ్ గదా?"

రాజు నవ్వి, "అవున్సార్. ఏడు నాలుగో అబ్బాయి సార్. మేం ఆడపిల్ల కోసం సరదా పడ్తే, అంతా మొగోళ్ళే పుట్టేస్తున్నార్సార్ అదేంటో" అన్నాడు.

లక్ష్మీపతి విచారంగా నిట్టూర్చాడు. "మా నాయనమ్మనేది లేవోయ్. చెల్లని దమ్మిడీ అయినా చెంగునుండాలి. చెడ్డవాడయినా కొడుకుండాలి" అని.

## వయసు దాపరికం

"పాపా! నీకు ఎన్నేళ్ళు?" అడిగాడు బస్ కండక్టర్.
"ఆరు సంవత్సరాలు మాత్రమే" చెప్పింది పాప.
"మరి నీకు పదేళ్ళు ఎప్పుడు వస్తాయి?"
"ఈ బస్సు దిగిన వెంటనే..."

—కె. కిరణ్‌కుమార్